100 శాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

➪ సాంఘిక సంక్షేమ వసతి గృహాల తనిఖీలను విధిగా చేపట్టాలి

➪ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం అడ్మిషన్లు, 100 శాతం ఉత్తీర్ణత సాధించడం లక్ష్యంగా ముందుకు సాగాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు వారిని మూడు గ్రూపులుగా వర్గీకరించాలని సూచించారు.

మరిన్ని 2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 23 ఆగస్టు 2025 8 పేజీలు

కాణిపాకం బ్రహ్మోత్సవాలను..

పక్కాగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర – చిత్తూరు: కాణిపాకం బ్రహ్మోత్సవాలను పక్కాగా నిర్వహించాలని అన్ని శాఖలను సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శుక్రవారం చిత్తూరు కలెక్టర్ ఛాంబర్ లో కాణిపాకం ఈవో పెంచల కిషోర్ జిల్లా కలెక్టర్ కు బ్రహ్మోత్సవ సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కాణిపాకం బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు సూచించారు. ఈ సందర్భంగా ఈవో బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని పనులు చేస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై

విజిలెన్స్ కొరడా

➜ ఇద్దరు ఏపీఎస్పీడిసిఎల్ ఈఈ పర్యవేక్షణలో 40 మందితో తనిఖీలు

➜ పలు ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ దోపిడీ గుర్తింపు

➜ విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - వెదురుకుప్పం: విద్యుత్ చౌర్యం నేరం అని తెలిసినా కొన్ని శాఖల అధికారులు ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు వినియోగించే విద్యుత్‌ను సర్వీసులు లేకుండా దర్జాగా వాడుతున్నారు. నియమ నిభందనలు తెలిసిన యంత్రాంగమే విద్యుత్ దోపిడీకి పాల్పడి ,సర్చార్జీల పేరుతో సామాన్య జనాలపై మోతమోయిస్తున్నారు. అదే అంశానికి సంబంధించి ఈనెల 21వ తేదీ " దర్జాగా విద్యుత్ చౌర్యం" అనే శీర్షికన విశాలాంధ్రలో వార్త ప్రచురించిన విషయం విదితమే. ఎట్టికేలకు జిల్లాస్థాయి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు.ఏపీఎస్పీడిసిఎల్ ఆపరేషన్ ఈఈ సురేష్ కుమార్,విజిలెన్స్ డిపిఈ ఈఈ హరి పర్యవేక్షణలో నగిరి ఎడిఈ ప్రభాకర్ రెడ్డి, కార్వేటినగరం ఎడిఈ చంద్రబాబు ఆధ్వర్యంలో 10 మంది ఏఈలు, 30 మంది సిబ్బందితో మండలంలో అన్ని ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఆరు బృందాలతో జరిపిన తనిఖీల్లో 8 ప్రభుత్వ కార్యాలయాలు, 11ఇతర అక్రమ కనెక్షన్ల ను గుర్తిం చామని అధికారులు తెలిపారు. విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చర్యల నిమిత్తం జిల్లా ఎస్ఈ ఇస్మైల్ అహ్మద్‌కి నివేదిక అందిస్తామని వివరించారు.

లిక్కర్ స్కామ్ కేసులో..

సిట్ దూకుడు

➪ మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి పై ప్రశ్నల వర్షం

➪ పుత్తూరు లో ఆయన నివాసంలో విచారణ

➪ భారీగా చేరుకున్న వైకాపా నేతలు

వార్త 2వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారని చెప్పొచ్చు.శుక్రవారం విజయవాడ నుంచి వచ్చిన సిట్ అధికారులు పుత్తూరు లో నివాసం ఉన్న మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి ఇంటికి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి నారాయణ స్వామి తో ఏకాంతంగా విచారణ మొదలైంది.

2 లో

శ్రీవారి లడ్డు విక్రయాల్లో..

అరుదైన రికార్డ్

➪ ఈ ఏడాది జూలై 12న రికార్డు స్థాయిలో 4 లక్షల 86 వేల 134 లడ్డులు విక్రయం

➪ గత సంవత్సరంతో పోలిస్తే ఇది 35 శాతం వరకు అధికం

➪ బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు

అరుదైన రికార్డ్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నైవేద్యంగా సమర్పించే లడ్డు ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం. ఈ లడ్డు ప్రసాదానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ప్రసాదం కోసం కోట్లాది మంది భక్తులు నిరీక్షిస్తూ ఉంటారు. ఇంత ప్రత్యేకత ఉన్న తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డు నమోదైంది. ఈ ఏడాది జూన్ నుంచి సగటున రోజుకు నాలుగు లక్షల లడ్డూలు విక్ర యాలు జరుగుతున్నాయి. టీటీడీ భక్తులకు కోరిన విధంగా లడ్డు ప్రసాదం అందించేందుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తిరుమలలో ఈ ఏడాది జూలై 12న రికార్డు స్థాయిలో 4 లక్షల 86 వేల 134 లడ్డులు విక్రయించారు. గత ఏడాది ఇదే రోజున 3.24 లక్షలు విక్రయించగా 35 శాతం వరకు ఈసారి అమ్మకాలు పెరిగాయి. దీంతో ఆ ఒక్క రోజులోనే లడ్డూల విక్రయం ద్వారా 2.43 కోట్లు టీటీడీకి ఆదాయంగా సమకూరింది. గత ఏడాది జూలై నెలలో లడ్డూల ఉత్పత్తి చిన్నవి160-180 గ్రామాల1,04,57,550 ఉండగా ఈ ఏడాది జూలైలో 1,25,10,300 కు పెరిగింది. గత జూలైలో1,04,03,719 లడ్డూలు అమ్మకాలు జరిగాయి. కాగా ఈ ఏడాది జూలైలో 1,24,40,082 లడ్డూలు విక్రయాలు జరిగాయి. దీంతో పాటుగా భక్తుల రద్దీ పెరిగినప్పుడు సరిపడ అవసరాల కోసం బఫర్ స్టాక్ కోసం నాలుగు లక్షలు పెట్టుకున్నారు. లడ్డు నాణ్యత విషయంలోనూ టీటీడీ కీలక చర్యలు చేపట్టింది. లడ్డు తయారీకి వినియోగించే నెయ్యి సరఫరా పరీక్ష కోసం పకడ్బందీగా వ్యవహరిస్తుంది. తిరుమలలో వచ్చే నెలలో జరిగే బ్రహ్మోత్సవాల కోసం టిటిడి కసరత్తు మొదలుపెట్టింది. ప్రస్తుతం సెలవుల రోజుల్లో గతం కంటే భారీగా వస్తున్న భక్తుల కోసం అమలు చేస్తున్న క్యూలైన్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా దర్శనం చేసుకునే వారి సంఖ్య పెరిగిందని చెబుతున్నారు. ఇక ప్రస్తుతం నవంబర్ మాసానికి సంబంధించిన దర్శనం వసతి సేవ టోకన్లు పంపిణీ జరుగుతుంది.

ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి వారి అభ్యున్నతికి ప్రతి అధికారి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డైట్, మరమ్మతుల బిల్లులను సకాలంలో అప్లోడ్ చేయాలని, వసతి గృహాల తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. మరమ్మతుల కోసం 143 కోట్లు, కొత్త హాస్టల్ భవనాల నిర్మాణానికి 100 కోట్లు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి 50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, వసతి, ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని మంత్రి వివరించారు. హాస్టల్లో నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తోన్నామని, పదో తరగతి, ఇంటర్‌లో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించడం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమక్షంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థతో ఎంఓయూ కుదుర్చుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆడపిల్లల హాస్టళ్లలో అత్యవసర మరుగుదొడ్లు, డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. వసతి గృహాల్లో ఎక్కువమంది విద్యార్థులు ఉన్నచో వాటిని రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్, డైరెక్టర్ బి. లావణ్య వేణి, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ సుధతో పాటు వివిధ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

సిట్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి) అతనికి సంభందించిన కుటుంబసభ్యులు,బంధువులు లను కూడా అనుమతించలేదు.అతని ఇంట్లో రెండవ అంతస్తులో పగడ్బందీగా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుని విచారణ అంతా కొనసాగింది.అయితే సిట్ అధికారుల విచారణ లో భాగంగా అడిగిన ప్రశ్నలకు తెలీదు,గుర్తులేదు, మరచిపోయాను అని మాత్రమే సమాధానాలు చెప్పినట్లు తెలిసింది.గత నెల 21 తేదీన విచారణ కు హాజరు కావాలని సిట్ అధికారులు నారాయణ స్వామికి నోటీసులు ఇచ్చినప్పటికీ తాను అనారోగ్య కారణాలతో హాజరు కాకపోవడంతోనే సిట్ అధికారులు ఇంటికి చేరుకుని మరోసారి నోటీసులు నోటీసులు అందించి విచారణకు సహకరించాలని కోరినట్లు చెబుతున్నారు..సుమారు 5 గంటలపాటు విచారణ కొనసాగింది.అనంతరం సిట్ అదికారులు వారం రోజుల్లో విజయవాడలో సిట్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులు అందించి వెళ్లారని చెబుతున్నారు.నారాయణ స్వామి ఇంటి వద్ద సిట్ విచారణ జరుగుతోందని తెలుసుకున్న జీడి నెల్లూరు నియోజకవర్గం లోని పలుప్రాంతాల నుంచి వైకాపా శ్రేణులు పుత్తూరు లోని ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. కార్య కర్తలు,నాయకులు హడావుడి చేస్తుండడం తో పోలీసులు పంపేసే ప్రయత్నం చేశారు.ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో రాష్ట్ర వ్యాప్తంగా రాజ్ కసిరెడ్డి తో పాటు,చెవిరెడ్డి,మిథున్ రెడ్డి ని అరెస్టు చేసిన విషయం విదితమే.సిట్ విచారణ అనంతరం డిప్యూటీ సిఎం నారాయణ స్వామి మీడియా తో మాట్లాడుతూ సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానాలు చెప్పానని,ఏ తప్పు తాను చేయలేదని భయపడాల్సిన అవసరం లేదన్నారు.సిట్ అధికారుల కు సహకరించానన్నారు.కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.అయితే వారం రోజుల్లో సిట్ కార్యాలయంలో జరిగే విచారణ కు హాజరు కావాల్సి ఉన్న నేపథ్యంలో ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిన పరిస్థితి.

వసతి గృహాల్లో శిక్షణకు ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో ఎం.ఓ.యు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని సామాజిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాల కోసం విప్లవాత్మక చర్యలు చేపట్టామని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రీజినల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి సమక్షంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థతో కలెక్టర్ ఎం.ఓ.యు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., జిల్లాలోని సామాజిక సంక్షేమ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందజేయనున్నట్లు తెలిపారు. తొలి దశలో 11 వేల మంది విద్యార్థులు, 250 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందనున్నారు. ఈ శిక్షణలో పిల్లలు మానసికంగా, శారీరకంగా, భావోద్వేగపరంగా బలపడేలా స్కిల్స్, కాన్సన్‌ట్రేషన్ టెక్నిక్స్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అంశాలను నేర్చుకోనున్నారు. జిల్లాలోని హాస్టళ్ల అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్), సిఎస్ఆర్ నిధులు, శాఖ నిధుల ద్వారా గత ఎనిమిది నెలల్లో రూ.22 కోట్లతో పలు పనులు చేపట్టామని తెలిపారు. తాగునీటి వసతులు, సెప్టిక్ ట్యాంకుల మరమ్మత్తులు, మెస్ ఫెసిలిటీ, విద్యుత్ సౌకర్యాలు, రూఫ్ లీకేజ్ నివారణ, టాయిలెట్లు, డ్రైనేజ్ కనెక్టివిటీ, కిచెన్ హైజీన్ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వాటిలో లైబ్రరీ, స్టీమ్ ల్యాబొరేటరీస్, సోలార్ రూఫ్‌టాప్, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్, కిచెన్ గార్డెన్స్, ఔషధ మొక్కలు వంటి ఆధునిక సదుపాయాలు ఉంటాయని వివరించారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా యోగా ప్రోగ్రామ్‌లు కూడా ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు కుమార్ నాయర్, రోహన్, ప్రవీణ్ కుమార్‌లను కలెక్టర్ సత్కరించారు. అనంతరం మంత్రి వర్యులు కలెక్టర్‌ను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, ఉమ్మడి జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు, అధికారుల బృందం పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యాలపై..
ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- విశ్రాంతి గృహాలు, కాటేజీల మరమ్మతులను పూర్తిచేయండి
- ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హెూటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలి
- లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు
- శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులతో టీటీడీ ఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమలలోని అన్ని గదులలో ఎలక్ట్రిక్ పనులు, మరుగుదొడ్లు, ఇతర రిపేర్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం అధికారులతో బ్రహ్మోత్సవాల్లో భక్తుల వసతి, ఇతర సౌకర్యాలపై ఈవో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలోని పలు విశ్రాంతి గృహాలు, కాటేజీల మరమ్మతు పనులను రిసెప్షన్ విభాగంతో సమన్వయం చేసుకుని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులు వేచి ఉండే సమయం ఎక్కువగా ఉన్నందున వేరొక ప్రాంతంలో కూడా అన్న ప్రసాద భవనం ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ఆహార భద్రతా అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. అదేవిధంగా పంచాయతీ, రెవెన్యూ విభాగం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటళ్లలో ఏర్పాటు చేసిన ధరల పట్టికను పరిశీలించాలని ఆదేశించారు. తిరుమలలోని హెూటళ్లలో భక్తులకు సాంప్రదాయ భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెలా నిర్వహించే ఫీడ్ బ్యాక్ సర్వే ద్వారా వచ్చే భక్తుల అభిప్రాయాలను, సలహాలు, సూచనలను తీసుకుని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అపోహలను నమ్మొద్దు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పింఛన్ల తొలగింపు ఆపోహలను నమ్మవద్దని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్తులకు పింఛన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు కేవలం అవాస్తవ మ న్నారు. గతంలో వైసీపీ హయాంలో నకిలీ సర్టిఫికెట్లతో పింఛను80వేలమంది పొందుతున్న వారిపై మాత్రమే విచారణచేస్తున్నారన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే పింఛను తిరిగి ఇస్తారన్నారు. ఆర్తులకుమాత్రమే పింఛను ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రయ సంక్షేమసంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవితంగేళ్లపాళెం సింగిల్విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాస్, నాయకులు మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, మణి, మురళీనాయుడు, భగత్, రమేష్, సులేమాన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించికున్న బోడే

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బీసీవైపీ (భారత చైతన్య యువజన పార్టీ) వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న బోడే రామచంద్రయాదవ్ కుటుంబ సభ్యులను ఇన్స్పెక్టర్ ప్రసాద్ సాదరంగా ఆహ్వానించి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బోడే రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థించానని ఆయన తెలిపారు.

టిడ్కో గృహాల్లో సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే పాశిం

విశాలాంధ్ర - గూడూరు : టిడ్కో అపార్ట్మెంట్ నివాసాల వద్ద పలు సమస్యలు స్థానికులు తెలియజేశారని వాటిని పరిష్కరిస్తామని ముందుగా అపార్ట్మెంట్ చుట్టూ పెరిగిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం వెంటనే చేపడతామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణ సమీపంలోని టిడ్కో అపార్ట్మెంట్ నివాసాలను ఎమ్మెల్యే సునీల్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పరిశీలిం చారు. స్థానికులు శానిటేషన్ ఇంకా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా టిడ్కో నివాసాలను టిడిపి ప్రభుత్వం నిర్మించి పేదవాళ్లకు అందించడం జరిగిందని గుర్తు చేశారు .ఇక్కడ నీటి సమస్య ఉందని తెలియజేసిన వెంటనే మోటార్లు ఏర్పాటు చేసి నీటిని అందించడం జరిగిందని అలాగే పాముల బెడద ఎక్కువగా ఉందని తెలియజేశారని అన్నారు. వెంటనే చుట్టూ పెరిగిపోయిన చెట్లను తొలగిస్తామని ఎవరైనా రౌడీషీటర్లు ఆకతాయిలు గొడవలు సృష్టిస్తే పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని వెల్లడించారు .అపార్ట్మెంట్ వాసులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రూరల్ సీఐలు కిషోర్ బాబు ,శ్రీనివాసులు ఎస్సై మనోజ్ కుమార్ ,నాయకులు కిరణ్ కుమార్ ,బిల్లు చెంచురామయ్య ,శివకుమార్, రహీం ,సురేంద్ర ,మస్తాన్ నాయుడు ,చంద్రమౌళి ,తదితరులు పాల్గొన్నారు.

గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి

- ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేసిన గూడూరు నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్

విశాలాంధ్ర -గూడూరు: గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని గూడూరు నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను కలిసి అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు .గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసంలో గూడూరు నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వినతి పత్రం అందజేశారని అలాగే ప్రజల ఆకాంక్ష గూడూరు ను జిల్లా కేంద్రం చేయాలని ఖచ్చితంగా ప్రజల కోరికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,లోకేష్ బాబు తెలియజేస్తామని జిల్లా కేంద్రంగా గూడూరు ను చేసేందుకు అన్ని వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ , దశరథ రామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,బాలకృష్ణం రాజు ,చంద్ర మోహన్ , శివ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో రాణించాలి

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : నటులు, మాజీ శాసన సభ్యులు మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. తన నటనతో వేలాది మంది అభిమానులను సొంతం చేసుకున్నా ఆయన ఎన్టీఆర్ తరువాత ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పాత్రలతో ఆయన అభిమానులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను అలరించాలని అదేవిధంగా జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆయన అన్ని అంశాలలో రాణించాలని ఆకాంక్షించారు.

దోమల నిర్మూలనతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- హెల్త్ సూపర్వైజర్ పుష్పలత

విశాలాంధ్ర - రేణిగుంట: దోమలు వృద్ధి చెంది ప్రదేశాలను సమూలంగా నిర్మూలిం చడం ద్వారా ఆరోగ్యం అంతమైన సమాజాన్ని నెలకొల్పు వచ్చు నీ హెల్త్ సూపర్వైజర్ బి పుష్పలత తెలియజేశారు. శు క్రవారం అల్లిమిట్ట గ్రామం నందు ఇంటింటికి తిరిగి లార్వా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ బి . పుష్పలత మాట్లాడుతూదోమల నివారణతో వ్యాధులు దూరం చేయడంతో పాటు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండవచ్చు న్నారు.ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడేను" పాటించాల న్నారు. గృహాల ఆవరణంలో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమ కాటు వ్యాధులు వ్యాప్తికి మూలమన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా ,చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులు రావడానికి అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే దోమల నివారణ సాధ్యమన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. వర్షాకాలం లో వాడి పడేసిన ఖాళీ డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లు, టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు వేస్ట్ కలెక్షన్ నీళ్లు ఐదు రోజులకి మించి నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయి న్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పేడ ది బ్బలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమ కాటు వలన ప్రాణాంతక వ్యాధులు ప్రభులే అవకాశం ఉందన్నారు. దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న మంచినీటిపై మూతలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. వేడి ఆహార పదార్థాలు తీసుకోవాల న్నారు. కాచి వడబోసిన నీళ్లను తాగాలన్నారు. ఈకార్యక్రమంలోఏఎన్ఎం,సుప్రియ,ఆశ కార్యకర్త మునీశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 71.31 లక్షలు విలువజేసే 1078 పరికరాల పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు : ప్రత్యేక ప్రతిభావంతులకు కూటమి ప్రభు త్వం అండగా నిలుస్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని బాలి క ఉన్నత పాఠశాలలో జిల్లా దివ్యాం గుల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో లబ్ధిదారులకు ఎ ఎల్ఐయంసి ఓ సంస్థ ద్వారా ఏడిఐపి పథకం కింద రూ.65 లక్షలతో 381 మంది వికలాంగులకు, రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద రూ.7.28 లక్షలతో 79 మంది వయోవృద్ధులకు బ్యాట రీ వెహికల్స్, ట్రై సైకిళ్ళు, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు తదితర ఉపకరణాలను ఎం ఎల్ ఏ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది డిసెంబర్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి వారి శారీరిక వైకల్యం బట్టి పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే త్వర లో శిబిరాన్ని ఏర్పాటు చేసి అర్హులందరికీ పరికరాల అందిస్తామని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 100% పూర్తిచేసి ందని, చెప్పని హామీలను సైతం నెరవేర్చి రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమ నేరు ఆర్డీవో భవాని, దివ్యాంగుల సంక్షేమ సంఘం సహాయక సంచా లకులు వినోద్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమ ణారెడ్డి, నాయకులు కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, మదన్, కిరణ్, బిఆర్సి కుమార్,జనసేన నాయకులు దిలీప్, నాగరాజు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా చేయాలి: తాహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామాల్లో చేపట్టి భూ రీ సర్వే ముందుగా రైతులకు సమాచారం అందించి సర్వే వేగవంతం చేయాలని తహసిల్దార్ శ్రీదేవి రెవెన్యూ సిబ్బందిని కోరారు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ శ్రీదేవి వీఆర్వోల తో భూ సర్వేలో గ్రామాలలో ఎలాంటి భూ వివాదాలు లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ సర్వేకు ముందస్తుగా రైతులకు సమాచారం అందించాలన్నారు. వారి సమక్షంలో పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు. పూర్తి సమాచా రాన్ని ఆన్లైన్ లో నమోదుచేయాలన్నారు.ప్రభుత్వ భూయజమానుల హక్కులను నిర్ధారిం చడం, భూ వివాదాలను పరిష్కరించడం, రికార్డుల సమగ్రతను కాపాడడం, అవినీతిని తగ్గించి పారదర్శకత కోసం చేయాలన్నారు.అలానే ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని సాగు చేస్తే వారిని నమోద చేయకూడదన్నారు తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూములకు వారి కుమారులు హక్కులు ఉంటే రికార్డులో నమో దు చేయాలన్నారు. యజమానులకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించడానికి భూ రికార్డులు సరి చేయడానికి, ఈ సర్వే చాలా కీలకమన్నారు. ఈ సర్వే ద్వారా పారదర్శకత పెరుగుతుంది అవినీతి తగ్గుతుంది భూ యజమానులకు భూమిపై చట్టబద్ధమైన హక్కులు దక్కుతాయన్నారు. సర్వే తలెత్తిన సమస్యలపై కార్యాలయంలో ఉన్న రికార్డులు పరిశీలన చేసిన నమోదు చేయాలన్నారు. వీఆర్వోలు ఉద్యోగం పై శ్రద్ధతో పని నేర్చుకోవాలని సుతిమెత్తగా హెచ్చరించారు.ఎక్కడ వివాదాలు లేకుండా సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తీసుకుంటామన్నారు

పాలేరు గ్రామంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణుడి వాహనసేవను మోసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజ కవర్గం, బంగారుపాళ్యం మండలం పాలేరు గ్రామం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు "పూతల పట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమో హన్ " ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి శ్రీకృష్ణస్వామివారిని దర్శనం చేసుకున్న ఆయ న అనంతరం శ్రీకృష్ణుడి వాహన సేవలో పాల్గొని స్వ యంగా వాహనాన్ని మోశారు. ఈ కార్యక్రమంలో బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, స్థానికప్రజా పతినిధులు,గ్రామపెద్దలు, మహిళలు,యువతీ యువకులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

అక్రమకేసు నుంచి కడిగిన ముత్యంలా మిథున్ రెడ్డి భయటకొస్తారు

- నిరసన కార్యక్రమంలో సత్యవేడు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్

విశాలాంధ్ర - సత్యవేడు: లిక్కర్ స్కాంకు సంబంధించిన అక్రమ కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యముల బయట వస్తారని సత్యవేడు వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోట రాజేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ పై త్వరగా విడుదల కావాలంటూ శుక్రవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డికి సంఘీభావం తెలుపుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వైయస్ఆర్సీపీ నాయకులు బీరేంద్ర వర్మ,వీవీఎం బాలాజీ రెడ్డి,నిరం జన్ రెడ్డి,బెల్ట్ రమేష్,దయాకర్ రెడ్డి,గవర్ల కృష్ణయ్య,మాధవి తదిత రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ లిక్కర్ స్కామ్లో సరైన సాక్షాధారాలు లేకుండా అక్రమ అరెస్టులు కొనసాగుతు న్నట్లు ఆరోపించారు.అయితే లిక్కర్ స్కామును బూచిగా చూపి వైయస్ఆర్సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సబబు కాదన్నారు.అయితే ప్రభుత్వం దర్యాప్తు సంస్థల ద్వారా అక్రమ కేసులు పెట్టిన దీన్ని దీటుగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు .ప్రజల ఆశీస్సులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,రాయల సీమ రాజకీయ దురంధరుడు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి,కుమారుడు మిథున్ రెడ్డికి పుష్కలంగా ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.అంత మునుపు గాంధీ విగ్రహం వద్ద స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు కలిసి నూకతోటి రాజేష్ మహాత్మా గాంధీకి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అక్కడినుంచి ప్రదర్శనగా గాంధీ రోడ్డు గుండా గంగమిట్ట వద్దకు చేరుకొని మిథున్ రెడ్డి బెయిల్ పై త్వరగా బయటకు రావాలని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి గంగమ్మకు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మస్తానమ్మ, ఏబీఎన్ మునిశేఖర్ రెడ్డి, పామంజి రాజేష్,శ్రీధర్ రెడ్డి,సెంథిల్ కుమార్,ఎంపీ రవి,సోము, చిన్న,లాల్బాబు యాదవ్,శ్యామ్,గురునాథం, ఎంపీటీసీ సరవన, కుమార్,సర్పంచులు శేఖర్,సుధాకర్ రాజు, కనకరాజ్, బాలకృష్ణ, ఆనందన్ తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల్లో చియ్యవరం భూ సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని చియ్యవరంలో 45 రోజుల్లో భూసమస్యలన్ని పరిష్కరిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జేసీ శుభం బన్సల్‌తో కలిసి చియ్యవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో భూ సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా అత్యధిక రెవిన్యూ సమస్యలను చియ్యవరం గ్రామాన్ని ఎన్నుకుని మొదటగా జిల్లా యంత్రాంగాన్ని ఇక్కడకు తీసుకురావడం జరిగిందన్నారు. వచ్చే నెల మొదటి వారంలో మళ్లీ సర్వే జరిపించి 45 రోజులలో చియ్యవరం గ్రామం భూ సమస్య లన్నీ తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ రైతులకు సంబం ధించి భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎంతగానో పట్టుబట్టి ఈ గ్రామంలో రెవెన్యూ సమస్యలు తీర్చాలని పలుమార్లు అభ్యర్థించడంతో తాము ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, టీడీపీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కానగలమ్మ తిరునాల

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం శివాలయం వీధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ కానగలమ్మ తిరునాల సందర్భంగా తూర్పు వీధి నుండి గంగ పెట్టి (మొదటి రోజు ఉత్సవంగా) తూర్పు వీధి నుండి మేల తాళాలతో సాంప్రదాయ నృత్యాలతో వీర జాటీలతో అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమంలో యాదవ యువత పెద్దలు స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

వినాయక మంటపాలకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో, వీధుల్లో, రోడ్ల పక్కన వినాయక స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగానే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ సూచించారు. ప్రతిమల ఏర్పాటు కోసం నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుందని, వాటిని పోలీస్ శాఖ సమగ్రంగా పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. డీజే సౌండ్స్, మైకులు, అల్లర్లు లేదా గొడవలు జరిగితే నిర్వాహకులపైనే పూర్తి బాధ్యత ఉంటుందని ఆయన తెలిపారు. సామాజిక సమైక్యతను దెబ్బతీయకుండా, అందరూ కలిసి వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సుమన్ ప్రజలకు సూచించారు.

వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-కోట: కోట మండలం గూడలి గ్రామం దక్షిణం పొలంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ,లావణ్య,మధు కిరణ్ రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. అరని నరేష్ శర్మ, కోన సాయి బాబు, నాగేంద్ర స్వాములు పూజాదికాలు నిర్వహించారు. లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి,పూనమల్లి సునీల్ కుమార్ అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మండి వెంకటరామిరెడ్డి, శివరామమ్మ, చెన్నూరు కోటేశ్వరి, వీరరాఘవరెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన



విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో క్యామెల్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్. ఐ.వి, ఎయిడ్స్, డ్రగ్స్ డీ అడిక్షన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ సుహాసిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్. ఐ.వి, ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పలు సూచనలు తెలియచేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యామెల్ సిబ్బంది చాంద్ బాషా, సురేష్, భారతి, సునీత, మాధురి, ఇందు, పాఠశాల సిబ్బంది భారతి, భాస్కర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కళలను సంస్కృతిని కాపాడుకుందాం

విశాలాంధ్ర-చిత్తూరు: భారతీయ కళలను సంస్కృతిని కాపాడుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. శుక్రవారం చిత్తూరు నగరంలో మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను నిర్వహించారు. నగరంలోని పిసిఆర్ జూనియర్ కాలేజీ, పి వికేఎన్ ప్రభుత్వ కళాశాలలో జానపద కళలు, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మన సంస్కృతి కళా సంస్థ ప్రతినిధులు సహదేవ నాయుడు, రెడ్డప్ప, కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి, షేక్ అబ్దుల్ మజీద్, కల్చరల్ కోఆర్డినేటర్ జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే మురళీమోహన్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-పూతలపట్టు: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ఆహ్వానించారు. శుక్రవారం ఉదయం పలమనేరులో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్‌ని వరసిద్ధి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం కాణిపాకం ఆలయ వేదపండితుల చేత వేద ఆశీర్వాదం అందించి, స్వామి వారి పట్టువస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణి నాయుడు, తవణంపల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, ఆలయ వేద పండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు శరవేగంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామి వారి దేవస్థానం 2025 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27న వినాయక చవితి ప్రారంభం కానున్న సందర్భంగా శరవేగంగా సాగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు ఎలక్ట్రికల్ లైట్ల ఏర్పాట్లు, రంగవల్లులు, పెయింటింగ్ పనులు, క్యూలైన్లు, తదితర పనులు దేవస్థానం అధికారుల నేతృత్వంలో శరవేగంగా నిర్వహించడం జరుగుతున్నాయి.

చేనేత రంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: చేనేత పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చేనేత జవులి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు చేనేత అధికారులకు ధన్యవాదాలు రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్, న్యూఢిల్లీ వారి బ్యాగులను అంగన్వాడీ పిల్లలకు పంపిణీ. చేనేత కార్మికులకు చేనేత గుర్తింపు కార్డుల పంపిణీ. చేనేత కార్మికు లకు ముద్రా రుణాలకు కృషి చేస్తున్న బ్యాంక్ అధికారులకు, చేనేత నాయకులకు అభినందనలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి. కొల్లాగుంట గ్రామానికి చేనేత క్లస్టర్‌కు ప్రభుత్వం కృషి చేయాలి. గ్రామంలో మగ్గాల సంఖ్య పెంచాలి. చేనేత రంగ అభివృద్ధికి చేనేత కార్మిక సంక్షేమానికి పనిచేస్తున్న వారికి చేనేత కండవాలతో సత్కరించారు.

వర్షాకాలంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షాకాలంలో వచ్చే రోగాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైస్ ప్రిన్సిపాల్ నరసింహవర్మ అన్నారు. పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశా లలో శుక్రవారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అందుకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలనే దానిపై విద్యార్థులకు వివరించారు. రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాపనయ్య, తులసి, సునిత, సుధీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రమాదకర కేబుల్స్‌ను కేబుల్ ఆపరేటర్లు తక్షణమే తొలగించాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడంపై ఈఈ ఎం.రెడ్డప్పరెడ్డి కేబుల్ ఆపరేటర్లకు హెచ్చరికలు జారీ చేసారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్థంభాలకు వేలాడుతున్న ప్రమాదకర కేబుల్ తీగలను కేబుల్ ఆపరేటర్లు తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ ఈఈ ఎం.రెడ్డెప్ప రెడ్డి హెచ్చరించారు. చంద్రగిరి సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన అధికారులతో కేబుల్స్ పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ స్థంభాలకు వేలాడుతున్న కేబుల్స్ ప్రమాదకరంగా వున్నాయని ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిపారు. ఇందుకు నిదర్శనం గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలను గుర్తు చేశారు. కేబుల్ ఆపరేటర్లు స్పదించని పక్షంలో చర్యలకు వెనుకాడవద్దని తేల్చిచెప్పారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలలో మండపాలకు విద్యుత్ కొరకు ఉత్సవ కమిటీలు తమ అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న ఉత్సవ మండపాలకు డిపార్ట్ మెంట్ వారు నిర్దేశించిన చార్జీల మేర విద్యుత్ అందించాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు. ప్రజలు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉత్సవాలు జరుపుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించి విద్యుత్ ను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈ పి.శేషాద్రి రెడ్డి, ఏఈలు వై.నాగరాజు, పి.వెంకట రమణ, పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కరోల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి అనుబంధ ఆలయం సూర్యనారాయణ స్వామి ని దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుబ్బరాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: క్షయ వ్యాధి భారత దేశంలో పెద్ద ఆరోగ్య సమస్యగా కొనసాగుతున్నదని, దీనిని 2025 లోపల నిర్మూలించడానికి భారత ప్రభుత్వం కంకణం కట్టుకొని ఉన్నదని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ప్రధానమంత్రి క్షయరహిత భారత పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శుక్రవారం క్షయ వ్యాధి నివారణ అవగాహన సదస్సు జరిగింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని తగ్గించడం, పేద బలహీన వర్గాల ఆరోగ్య రక్షణ పైన దృష్టి సారించడం, ప్రజల సహకారంతో ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన జువాలజీ శాఖ అధిపతి డాక్టర్ సాంసన్ రాజు మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని, ఎవరైనా దగ్గుతూ ఉన్నప్పుడు మనము జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే.శ్రీనివాసులు, వి. బాబురావు, డాక్టర్ వి.వాసవి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం

గూడూరు డీఎస్పీ గీతా కుమారి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డీఎస్పీ గీతా కుమారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమన్నారు. సీనియర్లు, జూనియర్ల పట్ల ర్యాగింగ్‌కి పాల్పడటం చట్ట వ్యతిరేకం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి ఇక్కడకు వచ్చారని, అందరూ కుటుంబ సభ్యులు లా మెలగాలన్నారు. అనంతరం ర్యాగింగ్ చట్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఏవో కొండారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు భవన నిర్మాణం అంతేనా..!

జడ్పీ ఉన్నత పాఠశాలలో మొండి గోడలకే పరిమితమైన అదనపు భవన నిర్మాణం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పుదుకుప్పం జడ్పీ తమిళ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రారంభమైన అదనపు భవన నిర్మాణం మొండి గోడలకే పరిమితమయ్యాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడ గదులు లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి దాదాపు 24 లక్షల రూపాయలు మంజూరైనట్టు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణాన్ని స్కూల్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పునాదులు పూర్తి చేయడంతో పాటు పిల్లర్స్ నిర్మాణం కూడా చేపట్టి పూర్తి చేయడం జరిగింది. దీంతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయకనే సంబంధిత గుత్తేదారులు చేతులుఎత్తేసారు. దీంతో పాఠశాల అదనపు భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇప్పటివరకు భవన నిర్మాణానికి దాదాపు 16 లక్షల రూపాయలు ఖర్చయినట్టు సమాచారం. భవన నిర్మాణ పనులు ఏడాదిన్నర కావస్తున్న ఇప్పటివరకు దీన్ని పూర్తి చేయడానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చొరవ చూపక పోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల అదనపు భవన నిర్మాణ పనులు మొండి గోడలకే పరిమితమై దర్శనమిస్తున్నాయి. ఈ అదనపు భవన నిర్మాణం పూర్తి అయితే విద్యార్థులు కూర్చొని పాఠ్యాంశాలను వినడానికి సౌకర్యం ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు. అయితే భవన నిర్మాణం ఆగిన సంబంధిత విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం విమర్శలకు దారిచేస్తోంది. దీనిపై జడ్పీ తమిళ ఉన్నత పాఠశాల హెచ్ఎం రూపస్ను వివరణ కోరగా తాను బదిలీపై వచ్చి ఇటీవల బాధ్యతలు చేపట్టానని, భవన నిర్మాణానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి పాఠశాల అదనపు భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చొరవ చూపుతానన్నారు. ఏది ఏమైనా పుదుకుప్పంలో మొండి గోడలకే పరిమితమైన అదనపు భవన నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

డిసిసి బ్యాంకు అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు శుక్రవారం బ్యాంకు సేవలపై మేనేజర్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ మేనేజర్ బి.చక్రవర్తి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క రైతు ఖాతా తెరవాలని కోరారు. ప్రతి ఖాతాదారునికి రుణ సదుపాయం కలదని అలాగే ప్రతి డిపాజిట్ ఖాతాకు ఇన్సూరెన్స్ సదుపాయం కలదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ సౌకర్యం కలదని దాని గురించి వివరించారు. సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. ప్రమాదవశాత్తు మరణిస్తే నామిని ఉన్న వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వస్తుందని అన్నారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ సౌకర్యం కలదని చెప్పారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలలోపు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని, సంవత్సరానికి 20 రూపాయలు మాత్రమే చెల్లించాలని తెలియజేశారు. వీరికి ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే నామినీగా ఉన్న వారికి రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు, ఖాతాదారుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఉషారాణి, సూపర్వైజర్ దొరస్వామి, తేజ, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం, ఇరుగు గురుస్వామి, తలారి బాలశంకర్, మచ్చా దొరస్వామి నాయుడు కేశవులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ నాయకుని మృతికి నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని బొక్కిసం పాళెంలో గురువారం వైఎస్ఆర్‌సీపీ నాయకుడు పాడి చంద్ర మృతి చెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాలహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రంమలో సుబ్రహ్మణ్యం, చెంగల్రాయులు, హరియాదవ్, శివయాదవ్, రామ్మూర్తి, ఆర్కాడు ముత్తు, సుబ్రహ్మణ్యంయాదవ్, నాగరాజు, శరవణకుమార్, కంఠా ఉదయ్‌కుమార్, స్యాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-తడ: తమిళనాడు ప్రాంతంలోని పొన్నేరి వేలమ్మాల్ పాఠశాలలో సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ చాంపియనషిప్ ఆటల పోటీలలో తడ మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు సూళ్లూరుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు ప్రతిభ పురస్కారాన్ని అందించారు. తమిళనాడు ప్రాంతంలోని పొన్నేరి వేలమ్మాల్ పాఠశాలలో జరిగిన సౌత్ జోన్ 1 ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 14 విభాగంలో తడ మండలం పులివెంద్ర పద్మావతి విద్యాలయానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎండ్లూరి దీత్య చంద్రిక ప్రథమ స్థానం లో ఉత్తమ ప్రతిభ కనబరచగా, అదే పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి విజయ్ మోక్షిత్ ఇండియన్ రౌండ్ మిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచారు ఇదే క్రమంలో సూళ్లూరుపేటకు చెందిన టైనీటాట్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పినిశెట్టి అలియా నాలుగో స్థానంతో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులకు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు శుక్రవారం పద్మావతి విద్యాలయంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రూ.5,116, రూ.5,000 వంతున నగదుతో పాటు ప్రతిభా పురస్కారాల ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి విద్యాలయ ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్ పాండా వైస్ ప్రిన్సిపాల్ షర్మిల, ఉపాధ్యాయిని రజిని స్వర్ణలత, ఆచార్య భరద్వాజ సేవా సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

పారా ఒలింపిక్ అంధుల క్రీడలకు పుత్తూరువాసి బాలాజీ ఎంపిక

జాతీయ స్థాయిలో అంధత్వ పరీక్ష బాధ్యతలు నిర్వహించనున్న బాలాజీ

విశాలాంధ్ర-పుత్తూరు: పారా ఒలింపిక్ జాతీయ అంధుల క్రీడాకారుల అంధత్వ శాతం పరీక్ష నిర్వహణ బాధ్యతలకు పుత్తూరుకు చెందిన కోటకొండ బాలాజీని పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఎంపిక చేసింది. ఈ నెల 29 నుండి 31 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ అటల్ బిహారీ వాజ్‌పేయి స్టేడియంలో ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో వివిధ రాష్ట్రాల అంధుల క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరి అంధత్వ శాతం పరీక్షించడానికి మెడికల్ క్లాసిఫైయర్గా బాలాజీ వ్యవహరిస్తారు. ఈ పరీక్షలు తంబ్లింగ్ ఇంచార్జ్.పద్ధతిలో.నిర్వహించబడతాయి. కోటకొండ బాలాజీ తిరుపతి ఎస్.వి. మెడికల్ కాలేజీలో డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ అండ్ అసిస్టెంట్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన పుత్తూరులోని అన్న గౌరీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆప్టోమెట్రిస్ట్‌గా పనిచేస్తున్నారు.స్థానికంగా ఈ ఎంపికపై ఆనందం వ్యక్తమవుతోంది. జాతీయ స్థాయిలో అంధుల క్రీడలకు పుత్తూరువాసి కీలకంగా బాధ్యతలు నిర్వర్తించనుండడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో వరలక్ష్మీ వ్రత పూజలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల కార్యదర్శి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మహేశ్వరి దంపతులు, ఎస్.ఎల్.ఎన్ స్వామి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానఆచార్యులు రంగనాయకులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళలు, ఉపాధ్యాయునులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో చిరంజీవి అభిమానులు రక్తదానం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నగరంలో ని ఎమ్మెస్సార్ సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పలువురు అభిమానులు చిత్తూరు ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాయల్ కుట్టి, చిరంజీవి అభిమాన సంఘ నేతలు నాని, శరవణ, నవీన్, రమేష్‌తో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం విందూరు గిరిజన కాలని ప్రాంతంలోని అంగన్వాడీ పాఠశాలలో బాల్య వివా హాల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ హైమవతి మాట్లాడుతూ బాలికలను రక్షించడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. బాలికలు రక్షణ పొందేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098ను వివరించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లోని దామల చెరువులో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను చిరు ఫ్యాన్స్ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. సమీపంలోని భగవాన్ శ్రీ రామతీర్థసేవాశ్రమం వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. శివాలయంలో పూజలు చేసి ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో చిరు ఫ్యాన్స్ సేవాసమితి అధ్యక్షుడు గోపాలక్రిష్ణ, సభ్యులు పురుషోత్తం, మదన్ మోహన్, వాసు రాయల్, చరణ్, జనార్ధన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మార్కెట్ చైర్మన్ బాధ్యతలు

విశాలాంధ్ర-పుంగనూరు: మార్కెట్ యార్డ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తున్న సమీపతి యాదవ్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి మండపల్లి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో సమీపతి యాదవ్ మార్కెట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు అదేవిధంగా జనసేన పార్టీకి చెందిన సింగల్ విండో చైర్మన్ గా పగడాల రమణ బాధ్యతలు స్వీకరించారు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఇరువురు నాయకులును ఆశీర్వదించడం జరిగింది వచ్చిన నాయకులు కార్యకర్తలకు ఇరువూరు బాధ్యత స్వీకరించిన వారు భోజన వసతులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం పాటుపడడం జరుగుతుందన్నారు పదవి కాలం ఉండెంతవరకు పని చేస్తామన్నారు మమ్మల్ని నమ్మి ఈ పదవులు ఇచ్చిన నాయకులకు రుణపడి ఉంటామన్నారు వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల టిడిపి అధ్యక్షులు మాధవ రెడ్డి నాయకులు పోలీస్ గిరి మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష శ్రీకాంత్ రమణ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి పుత్తూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా గోపి, చంద్రబాబు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు ఏఐటియుసి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పుత్తూరు డివిజన్ రెండవ మహాసభలు రెండు రోజులపాటు పుత్తూరు అంబేద్కర్ భవన్లో జరిగాయి. ఈ సందర్భంగా నూతన సవితిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెండవ మహాసభలకు పరిశీలకులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె రాధాకృష్ణ ఎన్ చంద్రశేఖర్ రెడ్డిలు హాజర య్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానా లపై సమరశీల పోరాటాలకు పుత్తూరు ప్రాంత కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయాలని అలాగే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్కీమ్ వర్కర్లకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ వర్తింపచేయాలని ఇంకా పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది మహాసభ రానున్న కాలంలో ఐక్యత విస్తరణ నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాంతంలో పనిచేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని హమాలీ కార్మికులకు కూలి రేట్ల పెంపు అలాగే వీధి వర్తక వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు లైసెన్సులు స్థలాలు చూపడం కోసం పోరాటం ప్లాన్ చేయాలని అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించడం కోసం భవన నిర్మాణ కార్మికులను ఏకం చేసి పోరాటాలకు సన్నద్ధం చేయాలని. మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయా లు గ్రామ పంచాయతీ కార్మికులు స్వచ్ఛ భారత్ కార్మికులు వారి జీతాల పెంపు కోసం దశలవారి ఆందోళనలకు సిద్ధం కావాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది పుత్తూరు డివిజన్ ఏఐటియుసి నూతన సమితి - 25 మందితో ఎన్నిక ఆఫీస్ బేరర్స్-13.. కౌన్సిల్-10- కో ఆప్షన్-2 అధ్యక్ష ప్రధా న కార్యదర్శులుగా గోపి- చంద్రబాబు కోశాధికారిగా రమణ కార్యనిర్వాహక కార్యదర్శిగా రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె. హేమావతి ఉపాధ్యక్షులుగా-మారెమ్మ. శరవణ. బాబు మేస్త్రి. అంకమ్మ సహాయ కార్యదర్శులుగా విజయ్. వెంకట ముని రమేష్. తులసి కౌన్సిల్ సభ్యులుగా కృష్ణారెడ్డి, పెరుమాళ్. భారతి, ధనలక్ష్మి, నీలావతి, కవిలేషమ్, శ్రీనివాసులు, బాబు, మనీ, వెంకటరమణమ్మ ఎన్నిక జరిగింది.

తిరుపతి కోర్టుకు హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటీ వద్దనున్న కౌటింగ్ సెంటర్ వద్ద జరిగిన గొడవల్లో అక్రమంగా 36 మంది వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారని, అందులో 37వ నిందితునిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చేర్చినట్టు ఆయన వివరించారు. అక్రమంగా పెట్టిన కేసులో న్యాయస్థానం ముందు హాజరుకావడం జరిగిందన్నారు. అక్రమంగా పెట్టిన కేసులో తనతోపాటు 37 మంది కోర్టుకు రావాల్సి వచ్చిందని, ప్రతిపక్షంలో ఉన్నందున ఈ అక్రమ కేసులు ఎదుర్కోకతప్పదన్నారు. తనతోపాటు కోర్టుకు వచ్చిన వారందరికీ ధైర్యం చెప్పిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందరికీ అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

యూరియా కోసం తరలివచ్చిన రైతులు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రంలోని సిడిసిఎంఎస్ కార్యాలయం శుక్రవారం రైతులతో కిటకిటలాడింది. జిల్లాలోని పలు మండలాల్లో యూరియా స్టాక్ లేకపోవడంతో చిత్తూరులోని సిడిసి ఎంఎస్ కార్యాలయానికి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ప్రభుత్వం రాయితీతో యూరియాను రైతులకు అందిస్తున్న నేపథ్యంలో పంట సాగు కోసం అన్నదాతలు ఒకసారిగా సిడిసిఎంఎస్ కార్యాలయానికి తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. దీంతో కార్యాలయ సిబ్బంది వరుస క్రమంలో రైతులకు యూరియాను అందించారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అనేక కష్టాలు పడుతున్నట్లు సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్న నేపథ్యంలో ఇక్కడ కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్న ఉద్దేశంతో రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేసుకోవడానికి పరుగులు చేస్తున్నారు. అయితే జిల్లాలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు గత కొంత కాలంగా మరుగు దొడ్లు అధ్వానంగా ఉన్నాయని విద్యార్థులు సంభం దిత అధికారుల దృష్టికి తీసు కెళ్లడంతో వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి మౌళిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ పూజ చేసి పనులను ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌లో వివక్ష తగదు

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని ఎస్ఆర్ పురం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మణి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం ఉన్నవారికే వికలాంగుల పింఛన్లు మంజూరు చేసి, అర్హులైన కానీ టిడిపి సభ్యత్వం లేని వికలాంగుల పింఛన్లు రద్దు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరాలని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ హక్కులను దూరం చేస్తున్నదని మణి విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సరిత జనార్ధన్, మాజీ సర్పంచులు భూపతి రెడ్డి, తయ్యూరు బాబు, ప్రసాద్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, రామచంద్ర యాదవ్, నాయకులు నారాయుడు, జయ, రామకృష్ణ, వైస్ సర్పంచ్ విజయబాబు, వాసు పాల్గొన్నారు.

చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణం చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పద్మ భూషణ్ చిరంజీవి జన్మదిన సందర్భంగా అభిమానుల సమక్షం లో కేక్ కటింగ్ చేసి తదుపరి 300 మందికి అన్నదానం చేయడం జరిగినది. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మాభాష మాట్లాడుతూ మా సేవ స్ఫూర్తి మా అన్నయ్య పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదినము సందర్భంగా నాలాంటి యువకులను ఎంతోమం దిని సేవా మార్గంలో నడిపించిన గత 15 సంవత్సరాల నుండి సూళ్లూరు పేట పట్టణంలో రక్త దానాలు అన్నదానాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చిరంజీవి సేవ స్ఫూర్తితో చేస్తున్నామని చిరంజీవి నిండు నూరేళ్లు సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు అన్నిటికీ సహకరించిన చిరంజీవి సేవా సంఘం సభ్యులకు, దాతలకు మాబాషా ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమములో చిరంజీవి సేవా సంఘం కోటి,ప్రభు, సూరి,తేజ, దాసు, పద్మజ, రియాజ్, ఆటో యూనియన్ సభ్యులు బాలాజీ, ఫయాజ్, జై కుమార్, పాల్గొన్నారు.

వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామివారి 2025 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.వో శ్యామల రావు మరియు అదనపు ఈ.వో వెంకయ్య చౌదరిని మరియు తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్యని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు వేద పండితులు తదితరులు ఉన్నారు.

క్వారీల సర్వేను క్షేత్రస్థాయిలో నిర్వహించాలి: సిపిఐ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పి.వి.పురం పంచాయతీలో ఉన్న అక్రమ క్వారీలను క్షేత్రస్థాయిలో సర్వే (ఫిజికల్ ఫిట్నెస్ సర్వే) చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తే క్వారీ యజమానులు అటవీ భూమిని ఎంత ఆక్రమించుకుని ఉన్నట్టు తెలుస్తుందన్నారు. పైగా సర్వే వల్ల దళితులకు ఇచ్చిన పట్టాలు భూములు క్వారీల్లో ఉన్నాయా? అలాగే గుడిమాన్యాలు భూములు గిరిజనులకు దళితులకు ఇల్లపట్టాలు భూములు చెక్ డ్యాములు పంట కాలవలు ఇలాంటి భూములు అన్ని వెలుగులోకి వస్తాయని ఆయన వివరించారు. చెన్నై బ్లూ మెటల్స్ పేరుతో ఐదు లీజులు,112 ఎకరాల 46 సెంట్లు భూమిని సెవెన్ హిల్స్ క్రషర్ యాజమాన్యానికి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జెకె లలిత్ రియాల్టర్ లక్ష్మీ నరసింహ పేరుతో బ్లూ మెటల్ పేరుతో నాలుగు లీజులు సుమారు 100 ఎకరాల భూమిని ఇచ్చినట్టు వివరించారు. శ్రీలక్ష్మీ బాలాజీ పేరుతో మూడు లీజులు 140 ఎకరాలలో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్వారీలన్నింటికీ ఎన్ఓసీలు రెవెన్యూ అధికారులు ఇచ్చేటప్పుడు ఎలాంటి నిబంధనలు పాటించకుండా క్వారీ యజమానులు ఇస్తున్న డబ్బుకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్టు ఆరోపించారు. చమర్తికండ్రిగ క్వారీలలో జరుగుతున్న అక్రమాలు అవకతవకల అధికారులు చేస్తున్న మోసాలు విషయాలన్నిటిపై న్యాయపరంగా లోకాయుక్తకు నివేదిస్తామని, అలాగే ఎస్సీ,ఎస్టీ కమిషన్ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి క్వారీలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నెగ్గు తేల్చి గిరిజనులకు దళితులకు ప్రాంత రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

భూసమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

విశాలాంధ్ర-కోట: గ్రామాల్లోని భూసమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జయ జయ రావు కోరారు.మండల పరిధిలోని రుద్రవరం, గూడలి, చెందోడు గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోని భూసమస్యలను ఈసభల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. అనంతరం పలు సమస్య లపై రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపిరెడ్డి, ఆర్.ఐ ప్రసాద్, వీఆర్వోలు చిరంజీవి, సుబ్రహ్మణ్యం మస్తాన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సేవలందించాలి

ఎస్పిఎఫ్ డైరెక్టర్ జనరల్ డా. త్రివిక్రమ్ వర్మ

విశాలాంధ్ర-పుంగనూరు: ప్రపంచం నలుమూలల నుండి తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే లక్షలాది మంది భక్తులలో భగవంతుడిని దర్శిస్తూ సేవలందించాలని ఎస్ పిఎఫ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీఎం త్రివిక్రమ్ వర్మ అన్నారు. తిరుపతిలోని శ్వేత భవనంలో శుక్రవారం టీటీడీలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ, టీటీడీలో విధులు నిర్వహించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భద్రతా సిబ్బంది ఎంతో భక్తి భావంతో, అంకిత భావంతో, విచక్షణతో, క్రమశిక్షణతో భక్తులను మెప్పించే విధంగా సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. 1998వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోట్ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది డాక్టర్ త్రివిక్రమ్ వర్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు, టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 270 మంది భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయుడికి తెలుగుతేజం అవార్డు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కవి, జానపద కళాకారుడు ఎస్టియూ సాంస్కృతిక జిల్లా విభాగ అధ్యక్షుడు పోలూరు జగన్నాధం కు అంతర్జాతీయ సాహితీ సంస్థ వారు శుక్రవారం ఆయనకు ఆహ్వానం పత్రం అందింది. మండలంలోని కల్లివెట్టు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీ శ్రీ కళా వేదిక అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "తెలుగు తేజం" అవార్డు కు ఎంపికయ్యారు.. ఈమేరకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ నుండి ఆహ్వానం అందుకున్నారు. ఆగస్టు31వతేదీన పల్నాడు జిల్లా నరసరావుపేట లో నిర్వహించే తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖుల చేతులమీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు.

మెగాస్టార్ చిరంజీవి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-చంద్రగిరి: మెగాస్టార్ కొణిదెల చిరంజీవి యువత కు ఆదర్శమని చంద్రగిరి నియోజకవర్గ చిరంజీవి యువత పేర్కొన్నారు. చంద్రగిరి లో డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ సమాజానికి చిరంజీవి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బ్లడ్ బ్యాంక్ పెట్టి ఎంతోమంది కి ప్రాణ దానం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులు గోపి రాయల్, బెల్లంకొండ రమేష్, లంకెల్ల లలిత, చెరుకూరు నీలాద్రి రాయల్, దశరథ, ఈశ్వర్ రాయల్, దండు లక్ష్మీపతి, సాయి, రాకేష్, మునిరత్నం రాయల్, బుద్దాల శ్రీనివాసులు, కోటకొండ నాగరాజ రాయల్, ముని చంద్ర, చిరంజీవి పుట్టినరోజు వేడుకలను చంద్రగిరి బస్టాండ్ కూడలి టవర్ క్లాక్ వద్ద భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలా ఆనంద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. కోలా ఆనంద్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీజేపీ పటిష్టతకు ఎంతో కృషి చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పాలకమండలి చైర్మన్గా పలు సంస్కరణలు చేపట్టారు. నియోజకవర్గంలో ఆయనకు క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా పేరు ఉంది. బీజేపీకి అంతగా పేరు లేని నేపథ్యంలో ఆయన పార్టీలో చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శి నుండి ఉపాధ్యక్షుడు స్థాయికి ఎదిగారు. నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారు. ఇక రాష్ట్ర నాయకులు, కేంద్రమంత్రులతోను వివిధ రాష్ట్రాల గవర్నర్లతోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. కార్యకర్త లను పేరుపెట్టి చనువుగా పిలుస్తారు. ఆయనకు రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా పదవి రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

వినాయక విగ్రహాల ఏర్పాట్లుపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు వినాయక చవితి మండపాల ఏర్పాటు చేసుకునేందుకు తప్పని సరిగా పోలీసు ఈ కింది నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పోలీస్, విద్యుత్, ఎంపిడిఓ అధికారులతో తహసీల్దారు శివరామ సుబ్బయ్య శుక్రవారం తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ వినాయక చవితి పందిళ్ళు వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డిజేలు ఉపయోగించరాదు. అలా కాని పోలీసు వారి నిబంధనలు అధికమిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించడమైనది. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు ఉత్సవ నిర్వాహకులు చూసుకోవాలి. ఏదైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే కమిటీ వారే పూర్తి భాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇమ్రాన్, ఎస్ఐ అనిత, ఎంపిడిఓ శేఖర్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు: ఒంగోలులో జరుగు ర్యాలీ మరియు బహిరంగ సభలను జయప్రదం చేయాలని సిపిఐ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఒంగోలులో నేటి నుండి 25వ తేది వరకు జరగనున్న బహిరంగ సభ గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన పార్టీ గోడపత్రికలను అంబేద్కర్ విగ్రహం దగ్గర విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శు వేలన్ పార్టీ పట్టణ నాయకులు భాష విజయ కుమార్ సుబ్రహ్మణ్యం యేసయ్య ఏఐటియుసి నాయకులు దశరథ సురేష్ రాజవేలు, త్యాగరాజు మున్నా మునిరత్నం ఏఐవైఎఫ్ నాయకులు నరేష్, రాజ్ కోటి, నేతాజీ పాల్గొన్నారు.

జిల్లా వైద్యుల కోసం ఎన్సిడి 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: క్యాన్సర్ నియంత్రణలో భాగంగా జిల్లాలోని వైద్య అధికారులకుఎన్సిడి 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్ రీ-ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వి. బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ (స్విమ్స్) శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో ఈ శిక్షణ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. జి. రవి ప్రభు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా రోగుల జీవనకాలం పెరగడమే కాకుండా, జీవన నాణ్యత మెరుగవుతుంది. క్యాన్సర్ స్క్రీనింగ్ ఒక ఎంపిక కాదు, ఇది ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో సిఎస్సి నిపుణులు, గైనకాలజిస్టులు, డెంటల్ సర్జన్లు పాల్గొని, ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ పర్యవేక్షణలో వైద్య అధికారులకు వివరణాత్మక శిక్షణ అందించారు. ఇందులో ప్రధానంగా క్యాన్సర్ స్క్రీనింగ్ విధానాలు, ఎన్సిడి 4.0 ప్రోటోకాల్ అమలు, వైద్య అధికారుల భూమిక వంటి అంశాలపై చర్చ జరిగింది. కార్యక్రమాన్ని డా.టి.శివకళ (నోడల్ అధికారి), డా. గురు విజయ్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి. రెడ్డి ప్రసాద్, డా. జితేంద్ర, ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ సభ్యులు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ప్రిన్సిపాల్ డా. జి.రవిప్రభు, డిఎంహెచ్ఓ డా. బాలకృష్ణ నాయక్, ఎస్వి ఆర్ఆర్జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రాధా, జిఎంహెచ్ సూపరింటెండెంట్ డా. జి. ప్రమీలాదేవి, అలాగే కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సునిత శ్రీగిరి పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అధ్యక్షతన పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీకాలింగ్ చంద్రబా బాస్ మేనిఫెస్టో "క్యూర్ కోడ్ పోస్టర్", బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన.. వార్డు వార్డున ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సైతం నెరవేర్చలేదు. గత ఎన్నికల్లో బాబు మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టగా హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసగించారు. సంపద సృష్టిస్తానని చెప్పి విపరీతంగా అప్పులు చేస్తున్నారు, అయినా సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. సాంకేతిక కారణాల పేరిట తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కరోనా సమయంలో సైతం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వైఎస్ జగనన్న విజయం కోసం రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేద్దామని వెంకటే గౌడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మున్సిపాలిటీ మరియు గంగవరం, పలమనేరు, బైరెడ్డిపల్లి,పెద్ద పంజాణి, వి. కోట మండలాల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ అనుబంద సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు: ఆంధ్రుల అభిమాన కథా నాయకుడు మాజీ కేంద్ర మంత్రి పద్మభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు పలమనేరు పట్టణంలోని సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద చిరంజీవి యువసేన అధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, బాస్ అధ్యక్షులు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మొన్న జరిగిన రబ్బీ పోటీలలో మన దేశానికి కాంస్య పతకాన్ని తెచ్చిన పలమనేరు బలిజకుల ముద్దుబిడ్డ నర్ర అక్షయ ను బలిజ సంఘం తరఫున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు రూపేష్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లేడు అరుణ్ కుమార్, కోశాధికారి చెంచురెడ్డి పిజేసీ బాబు,బాస్ సభ్యులు శ్రీధర్, కోటి, జనార్ధన్, హేమంత్, శ్యామ్, శంకరప్ప, జగదీష్, సుబ్రహ్మణ్యం, జగ్గా,సుబ్బు, సుదర్శన్ బాలాజీ, దిలీప్, హరీష్, వెంకటేశ్వర్లు మునిరాజులు తదితరులు పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలి

- ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పిలుపు
- ఘనంగా ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం
- ఆకట్టుకున్న జానపద కళా ప్రదర్శనలు

విశాలాంధ్ర - తిరుపతి: మరుగున పడుతున్న జానపద విజ్ఞానాన్ని కాపాడు కోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు కోరారు. ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం సభ శుక్రవారం ఎస్ వి యూనివర్సిటీ శ్రీనివాసా ఆడిటోరియంలో నిర్వహించారు. స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ.. ఎన్నో జానపద కళలు అంతరిస్తున్నాయన్నారు. సరైన ఆదరణ లేకపోవడమే జానపద కళలు అంతరించడానికి ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. జానపద కళల్లో మన సంస్కృతి సాంప్రదాయాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో జానపద కళలను రాబోయే తరానికి అందిం చాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు మాట్లాడుతూ.. గ్రామాల్లో కష్టపడే వారు జానపద కళల ద్వారా ఎంతో శారీరకంగా, మానసి కంగా ఊరట పొందే వారిని అన్నారు. జానపద కళల్లో ఎన్నో విజ్ఞానదాయక విషయాలు ఉన్నాయని చెప్పారు. ఎన్నో జానపద గేయాలు ఇప్పటికీ జనం నోళ్లలో సజీవంగా ఉన్నాయని అన్నారు. రాయలసీమ ప్రాంతంలోనూ, చిత్తూరు ప్రాంతంలోనూ ఎంతో విలువైన జానపద విజ్ఞానం ఉందన్నారు. ఈ తరం విలువైన జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన జానపద కళారూపాలు అందరినీ ఎంతో ఆకట్టుకు న్నాయి. జానపద కళలను ప్రదర్శించిన విద్యార్థులందరినీ వీసీ అప్పారావు రిజిస్ట్రార్ భూపతి నాయుడు తదితరులు సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా యూనివర్సిటీ సంగీత నృత్య విభాగ అధ్యాప కురాలు డాక్టర్ హిమబిందు, ఎస్వియు తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరమ్మ, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి వి మురళీధర్, కల్చరల్ అఫైర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాగింగ్‌కు గుడ్‌బై... స్నేహానికి వెల్కమ్

- అపోలో యూనివర్శిటీలో యాంటీ - రాగింగ్‌పై వీధి నాటకం

విశాలాంధ్ర - చిత్తూరు : రాగింగ్‌కు గుడ్‌బై - స్నేహానికి వెల్కమ్ అంటూ అపోలో యూనివర్శిటీ విద్యార్థులు సమాజానికి బలమైన సందేశం ఇచ్చారు. యూనివర్శిటీ థియేటర్, డ్రామా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన యాంటీ -రాగింగ్‌పై వీధి నాటికం విద్యార్థులను ఎంతగానో అలరించింది.నాటికలో విద్యార్థులు రాగింగ్ వల్ల కలిగే మానసిక, శారీరక, విద్యా పరమైన ప్రతికూల ఫలితాలను చక్కగా ప్రదర్శించారు. రాగింగ్ అనేది సరదా కాదని, అది ఒక తీవ్రమైన నేరమని, దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమనే స్పష్టమైన సందేశాన్ని ఈ నాటిక ద్వారా అందించారు.ఈ నాటికలో విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభను ప్రదర్శించారు. రాగింగ్ బారిన పడిన కొత్త విద్యార్థి తీవ్ర మానసిక క్షోభకు గురై ప్రాణాన్ని పనంగా పెట్టే పరిస్థితి రావడం, అనంతరం పోలీసులు చట్టప్రకారం దోషులను కఠినంగా శిక్షించడం వంటి సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ హృదయాన్ని హత్తుకునే సన్నివేశాలు ప్రేక్షకులను కదిలించాయి.రాగింగ్‌కు అపోలో యూనివర్శిటీలో తావులేదని, ప్రతి విద్యార్థి గౌరవప్రదమైన వాతావరణంలో చదువుకునేందుకు కట్టుబడి ఉన్నామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎస్.ఎస్. షాని హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని రాగింగ్ వ్యతిరేకంగా ఏకమై నిలిచారు.

సీనియర్ జర్నలిస్టుల సమావేశాలు విజయవంతం

- పలు తీర్మానాలతో జాతీయ ఫెడరేషన్ కమిటీ ఏర్పాటు
- జాతీయ ఉపాధ్యక్షులుగా రాష్ట్రం నుండి డా. టి. జనార్దన్, ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి : కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆగస్టు 19,20,21 తేదీల్లో జరిగిన సీనియర్ జర్నలిస్టుల ఆవిర్భావ జాతీయ మహా సభ విజయవంతమైంది .కేంద్రం ఫించన్ ,ఆరోగ్య బీమా తదితరాలు, జాతీయ విధానం ప్రకటించాలని జాతీయ సమావేశాలు డిమాండ్ చేసాయి. 21 రాష్ట్రాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరైనారు. సమావేశాల మూడోరోజు సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. ఫెడరేషన్ జెండా, లోగోను కేరళ సమావేశాల ఆహ్వాన సంఘ సభ్యుడు ఫ్రాంకోయిస్ లూయిస్ ప్రదర్శించారు.21 మందితో జాతీయ కార్యవర్గ కమిటీ ఎన్నికయింది. ఈ సందర్భంగా మహాసభ వెటరన్స్ కు ఫించన్ తో పాటు, ఆరోగ్య సహాయం కేంద్రం అందించాలని డిమాండ్ చేసింది.ఇప్పటికే 16 రాష్ట్రాల్లో ఫించన్ ఇస్తున్నా అది ఒకే విధానంగా లేదని మహాసభ అభిప్రాయం పడింది.. కేరళ రాష్ట్రం 1971లోనే దేశంలో మొట్టమొదటి సారిగా సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ఇచ్చిన గౌరవం దక్కిందని సభలో పాల్గొన్న పలురాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు దేశంలోనే ప్రస్తుతం మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ రూ.20 వేలు అత్యధికంగా ఫించన్ ఇస్తున్నాయని ఆదిశగా అన్ని రాష్ట్రాలో అమలుకు వత్తిడి తీసుకొని రావాలని పేర్కొన్నారు.దేశంలో చాలా రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టుల ఆర్థిక స్థితి దారుణంగా ఉంది.వారికి ఫించన్ తో పాటు ఆరోగ్యనిధి ఏర్పాటు చేయాలని వెటరన్స్ కు జాతీయ ఆరోగ్య విధానం ప్రకటించాలని మహాసభ డిమాండ్ చేసింది..జర్నలిస్టుల సంక్షేమ నిధిని రాష్ట్రాల సమన్వయంతో ఏర్పాటు చేసి కేంద్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. కరోనా సందర్భంగా రద్దు చేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, అస్సాంలో సీనియర్ జర్నలిస్టులపై పెట్టిన దేశద్రోహం కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. కేరళ సీనియర్ జర్నలిస్టుల ఫోరం దేశంలోని సీనియర్ జర్నలిస్టులను ఒకే గొడుగు క్రిందకు తేవాలని సంకల్పించి ఈ సభలను ఏర్పాటుచేశారు.వరుసలో మొదట ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా ఉందనే అభిప్రాయం వెళ్ళడించారు. గత ఐదేళ్లుగా వెటరన్స్ కు ఫించన్ ఇవ్వాలని ఏపీ వెటరన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వడం, సంప్రదింపులు జరిపినా నేటికీ ఫలితం లేదని జాతీయ సభ దృష్టి కి తీసుకు వచ్చారు.. కేరళ సమావేశాలకు ఏపీ నుంచి ఏడుగురు ప్రతినిధులు హాజరయ్యారు. జాతీయ ఫెడరేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడు డా. టి జనార్దన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.అలాగే మరో నలుగురు యంవి. రామారావు, (విజయవాడ), ఆజాద్ (అనంత పూర్), నాగార్జున్ (మంగళగిరి), యం.నరేంద్ర రెడ్డి.(తిరుపతి)జాతీయ కమిటి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. జాతీయ ఫెఢరేషన్ అధ్యక్షులుగా ఢిల్లీ కి చెందిన సందీప్ దీక్షిత్,ప్రధాన కార్యదర్శిగా కేరళ కు చెందిన చేకుట్టి ఎంపికయ్యారు. ఈ సమావేశాలు రెండో రోజు కేరళ సీఎం పినరయి విజయన్ హాజరై మద్దతు తెలిపారు. తాము ప్రారంభించిన సీనియర్ జర్నలిస్టుల ఫించన్ పథకాన్ని ఆదర్శంగా జాతీయ స్థాయిలో అమలు చేయాలని సూచించారు. సీనియర్స్ పాత్ర నేటి సమాజానికి అవసరమన్నారు. జర్నలిజం కొందరి చేతుల్లోకి వెళ్లడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మూడోరోజు సమావేశాలకు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు యూడీఎఫ్ నేత సతీషన్ హాజరై వచ్చే మే నాటికి తాము అధికారంలోకి వస్తామని కేరళ వెటరన్స్ కు ఫించన్ పెంచుతామన్నారు. జాతీయ ఫించన్ విధానం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.. మూడో రోజు రాష్ట్రాల వారీ ప్రతినిధులు వరుసగా తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముగింపు సమావేశంలో మిజోరం మాజీ గవర్నర్ శ్రీధరన్ పిళ్లే ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మాజీ కేంద్ర మంత్రి కేవీ థామస్,రాష్ట్ర మాజీ మంత్రి కునాలీ కుట్టీ హాజరై వెటరన్స్ కు మద్దతు ప్రకటించి పింఛన్ జాతీయ విధానానికి కేంద్రంపై వత్తిడి తెస్తామన్నారు. 19 వతేదీ ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేసారు.దాన్ని కేరళ మంత్రి రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ బాబు అధ్యక్షత వహించారు. రెండోరోజు జర్నలిస్టుల సమస్యలు,సవాళ్లపై సెమినార్ నిర్వహించారు.సీనియర్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు అలెగ్జాండర్ శాం,ప్రధాన కార్యదర్శి విజయకుమార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ముండక్కయాం,కన్వీనర్ కరియం రవి, నాయకులు చేకుట్టి,ఆనందం వంటి నాయకులు గత మూడు నెలలుగా చేసిన కృషితో జయప్రదమైంది. మహాసభ డెలిగేట్లకు రెండురోజుల పాటు సజావుగా బస,భోజన వసతి ఏర్పాటు చేసారు. సీనియర్ జర్నలిస్టులకు తమ గోడు చెప్పుకునేందుకు ఎస్ జె ఎఫ్ఐ ఉందనే ధైర్యంతో వెటరన్స్ ఆనందంగా వెనుదిరిగారు. కేంద్రం త్వరలో స్పందించి వారికి న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

మద్యం కుంభకోణంపై మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇంటిలో సిట్ విచారణ

విశాలాంధ్ర - పుత్తూరు : రాష్ట్రంలో కలకాలం లేపిన మద్యం కుంభకోణం దర్యాప్తు వేగవంతం అవుతుంది. ఈ క్రమంలో సిట్ అధికారులు మాజీ డిప్యూటీ సీఎం కలత్తూరు నారాయణస్వామి నివాసంలో గురువారం దాదాపు 7 గంటల పాటు విచారణ జరిపారు. ఆయన నోటీసులు అందుకున్న నారాయణస్వామి ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై సంగతి తెలిసిందే అదే దర్యాప్తులో భాగంగా నారాయణస్వామికి సిట్ నోటీసులు జారీ చేశారు కానీ వయోభారం కారణంగా విచారణకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తెలియజేయడంతో అధికారులు పుత్తూరులోని ఆయన ఇంటికే వెళ్లారు ఏడు గంటల పాటు ప్రశ్నలు ఉదయం ఐదు గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకు సాగిన విచారణలో సుమారు 7 గంటల పాటు నారాయణస్వామిని అధికారులు ప్రశ్నలు అడిగారు తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాను వారు ఎలాంటి ఇబ్బంది పెట్టలేదు పూర్తిగా సహకరించాను అన్ని స్పష్టం చేశారు తప్పుడు వార్తలపై అగ్రహం విచారణ అనంతరం కొన్ని పత్రికలో తాను అరెస్టు అయినట్టు వార్తల రాయడం బాగా కలిగిందని నారాయణ స్వామి తెలిపారు ఇలాంటి తప్పుడు కథనాలను ప్రజలు నమోదు అని విజ్ఞప్తి చేశారు.

30న కుప్పంలో కృష్ణా జలాలకు సీఎం జలహారతి

చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 30 తేదీన కుప్పంలో కృష్ణా జిల్లాలకు జల హారతి ఇవ్వనున్నట్లు చిత్తూరు ఎంపి దగ్గు మళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కుప్పానికి కృష్ణా జలాలను తీసుకొచ్చి ముఖ్యమంత్రి తన మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని పతి ఆయికట్టుకు నీ అందించి అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రమిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన హంద్రీనీవా ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేగవంతం చేసిందని వివరించారు. ఈ జలాల రాకతో చిత్తూరు జిల్లా కు తాగు సాగు నీటి కష్టాలు తీరుతాయని తెలిపారు.

ఎస్‌జేఎఫ్‌ఐ జాతీయ కమిటీలో..

ఏపీ నుంచి ఐదుగురికి స్థానం

విశాలాంధ్ర - తిరుపతి : ఏపీ నుంచి సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా డాక్టర్ టి.జనార్ధన్ (తిరుపతి), జాతీయ కమిటీ సభ్యులుగా ఎంవీ రామారావు (విజయవాడ), శిరందాసు నాగార్జున రావు (మంగళగరి), హెచ్.ఆజాద్ (అనంతపురం), ఎం.నరేంద్ర రెడ్డి (తిరుపతి)ఎంపికయ్యారు. అధికారికంగా ఏర్పడిన అఖిల భారత సీనియర్ జర్నలిస్ట్స్ సమావేశంలో జాతీయ పించన్ విధానం కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేసారు. కేరళ రాష్ట్రం తిరువనం తపురం వేదికగా ఎస్‌జేఎఫ్ఐ ఆవిర్భవించింది. ఎస్‌జేఎఫ్ఐ జాతీయ సమావేశంలో దేశ వ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, రైల్వే రాయితీలు పునరుద్ధరించాలని, జర్నలిస్టులపై దాడులు నివారించాలని తదితర డిమాండ్లతో తీర్మానాలు చేసింది.